ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.02.06.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రాన్ని 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు.
2. రాష్ట్రంలో సామాజిక భద్రతను అందించడమే ధ్యేయంగా ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేలా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.
3. ఆరు గ్యారంటీలు , ధాన్యం కొనుగోలు అంశంపై ప్రజలను పక్కదారి పట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.
4. వచ్చే నాలుగు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి నాలుగు డిగ్రీల సెల్సియస్ మేర క్రమంగా తగ్గుతాయని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

**ఆవిర్భావ దినోత్సవం**

ఈరోజు తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ సాధన కోసం జరిగిన సుదీర్ఘ పోరాటాలను, అమరుల త్యాగాలను స్మరిస్తూ ఘన నివాళులర్పిస్తున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.... ప్రపంచానికే తెలంగాణను గేట్‌వే గా నిలబెట్టాలన్నది తన స్వప్నమన్నారు. దానికి తెలంగాణ రైజింగ్ - 2047 డాక్యుమెంట్ మార్గాన్ని నిర్దేశిస్తుందని తెలియజేశారు. రాష్ట్రాన్ని 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా , 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ సంకల్పమని అన్నారు.

**బైట్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

పెండింగ్ లో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తి చేయడానికి , మహిళలు, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని , ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత తీసుకువచ్చామని తెలియజేశారు.

**బైట్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

అంతకుముందు ముఖ్యమంత్రి హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపాన్ని సందర్శించి అమరవీరులకు నివాళులర్పించారు.

**పీటీసీ, హైదరాబాద్/BK**

**REV. PREZ –VP-PM TELANGANA**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని ప్రధాని తెలియజేశారు.

**NSD**

**గవర్నర్**

సంస్కృతి, సంప్రదాయాలు, వ్యవసాయ వారసత్వమే తెలంగాణకు జీవనాడి అని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లోక్ భవన్ లో జాతీయ జెండాను గవర్నర్ ఆవిష్కరించారు. వ్యవసాయంతో పాటు ఐటీ, ఫార్మా, అంకుర సంస్థల రంగాల్లో తెలంగాణ అంతర్జాతీయ గుర్తింపు పొందిందన్నారు. దేశ ప్రగతిలో తెలంగాణ మరింత కీలక పాత్ర పోషించాలని గవర్నర్ ఆకాంక్షించారు.

**పీటీసీ - హైదరాబాద్**

**శాసన సభ - మండలి**

శాసనసభ, శాసనమండలి ఆవరణల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా జరిగాయి. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ,

శాసనమండలి ప్రాంగణంలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

పీటీసీ, హైదరాబాద్

**భట్టి**

రాష్ట్రంలో సామాజిక భద్రతను అందించడమే ధ్యేయంగా ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత బీమా అందించేలా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లాలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవంలో ఉపముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రపంచంలో అభివృద్ధి చెందిన ఏ దేశానికీ సాధ్యం కాని రీతీలో , రాష్ట్రంలో ఈ బీమా పథకానికి శ్రీకారం చుట్టామని చెప్పారు.

**బైట్: ఉపముఖ్యమంత్రి భట్టి**

కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబసభ్యులకు ఉపముఖ్యమంత్రి సన్మానం చేశారు

**PTC, khammam**

**జూపల్లి**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన అవతరణ వేడుకల్లో మంత్రి ప్రసంగించారు. అమర వీరులు వారి పోరాట స్పూర్తి , అంకితభావం వల్లే నేడు

తెలంగాణ స్వరాష్ట్రంగా అవతరించిందనీ , అభివృద్ధి పథంలో ముందుకు వెళుతోందని తెలియజేశారు.

**బైట్: జూపల్లి**

**పీటీసీ – MAHABUBNAGAR**

**వాకిటి శ్రీహరి**

తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యంతో రాష్ట్రాన్ని ప్రపంచస్థాయిలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. నారాయణ పేటలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాల్లో మంత్రి ప్రసంగిస్తూ.. పేదల సంక్షేమం , మహిళా సాధికారత , రైతుల అభ్యున్నతి , యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్ల సామాన్యులకు మేలు జరుగుతోందని తెలియజేశారు.

**Byte: మంత్రి వాకిటి శ్రీహరి**

**పీటీసీ - Mahabubnagar**

**పొంగులేటి**

హన్మకొండ జిల్లాలో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకలకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు , సంక్షేమ పథకాలు , సాధించిన ప్రగతి

గురించి మంత్రి వివరించారు. వచ్చే అయిదు సంవత్సరాలల్లో అయిదు లక్షల ఉద్యోగాలను కల్పించడంతో పాటు 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు.

**సౌండ్ బైట్: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**వరంగల్ జిల్లా పి టి సి**

**బీజేపీ**

హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ .. రాష్ట్రాన్ని సాధించుకున్నామే తప్ప తెలంగాణ ఆశయాలు, లక్ష్యాలను చేరుకోలేకపోయా మని ఆవేదన వ్యక్తం చేసారు. ఆరు గ్యారంటీలు, ధాన్యం కొనుగోలు అంశంపై ప్రజలను పక్కదారి పట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వి భేధాలు సృష్టించి రాజకీయ లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు . అందులో భాగంగానే మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయిట్ మెంట్ ఇవ్వడం లేదం టున్నారని, తనను రాష్ట్ర ప్రభుత్వం కోరితే మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇప్పిస్తామని చెప్పారు.

**పీటీసీ - హైదరాబాద్**

**కిషన్ రెడ్డి**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో నీళ్ళు, నిధులు, నియామకాలను పక్కన పెట్టి తన కుటుంబాన్ని మాత్రమే బాగుచేసుకున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. మార్పు తెస్తామన్న కాంగ్రెస్ పార్టీ సైతం గత రెండేళ్లలో రాష్ట్రాన్ని రియల్ ఎస్టేట్ , భూముల దందాలకు కేంద్రంగా మార్చిందని ఆరోపించారు. అమరవీరుల ఆశయాల సాధన కోసం , ప్రజల ఆత్మగౌరవం కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

**పీటీసీ - హైదరాబాద్**

**వాతావరణం**

వచ్చే అయిదు రోజుల్లో రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. వచ్చే నాలుగు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి నాలుగు డిగ్రీల సెల్సియస్ మేర క్రమంగా తగ్గుతాయని వెల్లడించింది.

**పీఎస్**

**భద్రాద్రి కొత్తగూడెం - తుమ్మల**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మహిళా శక్తి పథకం కింద 2025-26 సంవత్సరంలో స్వయం సహాయక సంఘాలకు 172 కోట్ల రూపాయలకు పైగా రుణాలను

మంజూరు చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

**పీటీసీ - భద్రాద్రి కొత్తగూడెం**

**దామోదర రాజనర్సింహ**

ఆర్థిక సామాజిక ,  పరిపాలన రంగాల్లో విజన్ 2047 రూపకల్పనతో తెలంగాణ ముందుకు వెళుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోద రాజనర్సింహ అన్నారు. తమ ప్రభుత్వ పాలనలో అందరికీ సంక్షేమ ఫలాలు అందు తున్నాయని వెల్లడించారు. సంగారెడ్డి జిల్లాలో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు.

**పీటీసీ - సంగారెడ్డి**

**పొన్నం**

కోట్ల మంది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక తెలంగాణ అని రాష్ట్ర రవాణా ,  బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని సిద్దిపేట జిల్లాలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. అమరవీరుల త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ , అభివృద్ధికీ, సంక్షేమానికి నిలిచిందన్నారు.

**సిద్దిపేట జిల్లా పీటీసీ**

**ఆవిర్భావ దినోత్సవం – జిల్లాలు**

తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర అవతరణ దినోత్సవాలను ఘనంగా నిర్వహి స్తున్నారు. ములుగు జిల్లాలో మంత్రి సీతక్క , మెదక్ జిల్లాలో మంత్రి వివేక్ వెంకట స్వామి , కరీంనగర్ జిల్లాలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వరంగల్ జిల్లాలో మంత్రి కొండా సురేఖ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, యాదాద్రి భువనగిరి జిల్లాలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.

**PTC Mulugu, మెదక్, కరీంనర్, సిరిసిల్ల, యాదాద్రి భువనగిరి, వరంగల్**

**జనసేన**

ఈరోజు హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన తమ పార్టీ సభకు అనుమతి ఇవ్వాలంటూ జనసేన పార్టీ హైకోర్టును ఆశ్రయించింది . హైకోర్టులో హౌస్‌మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, ఈ పిటిషన్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. అయితే, తమ వాదనలు వినకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని తెలంగాణ ఉద్యమ నేతలు కేవీయట్ దాఖలు చేశారు.

**పీటీసీ - హైదరాబాద్**